


యాభై సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి నిత్య చైతన్యాన్ని తీసుకురాకపోయినా చైతన్యానికి ఏం కొదువ లేదని తెలియజేస్తూ ఉంటుంది. ఏదో ఒక సమస్య మీద తీవ్రంగా స్పందిస్తూ 'జాతి' చైతన్యవంతం అవుతుంటుంది. ఎంత ఉవ్వెత్తున లేస్తుందో అదే వేగంతో పడిపోతుంది. ఆ తర్వాత ఎప్పటివలె షరామామూలే. అంటే వారసత్వంగా వస్తున్న బానిస బ్రతుకుల్లోనే రక్షణ కోరుకుంటూ ఉంటుంది. యాభై సంవత్సరాల స్వాతంత్ర్యం ఎవరికీ? అనేది ప్రశ్నార్థకంగానే మిగిలిపోతూ ఉంటుంది. ప్రభుత్వాలు మారుతున్నా మా పల్లెతీరు మారదు.

మా గ్రామంలో తరతరాలుగా నడుస్తున్న అధికారం రాయుడు వంశానిదే.

నవాబుల కాలంలో శేర్వాని ధరించి నవాబులకు సలాం కొట్టారు. వారు జనంపై సవారి చేశారు.

తెల్లదొరల కాలంలో కోటు ధరించి అధికారులకు శెల్యూట్ చేశారు. ప్రజలచేత సేవలు చేయించుకున్నారు.

తదుపరి ప్రజాస్వామ్యం అనే నినాదంతో స్వాతంత్ర్యం వచ్చింది. ఇక చెప్పేదేముంది?

తెల్ల దొరల పెత్తనం పోయి మా గ్రామానికి నల్ల దొర రాయుడు పెత్తనం శాశ్వతంగా వచ్చింది.

మా గ్రామంలో పోలీస్‌స్టేషన్ గడప తొక్కడం



పోలీసు కుక్కలను వెంటపెట్టుకుని పోలీసులు హడావిడి చేస్తున్నారు ఏదైనా హత్య కేసా అడిగాడు వంశీ.

కాదండి మామూళ్లు ఇవ్వకుండా దొంగలు పారిపోతున్నారట వాళ్ల కోసం... చెప్పాడు మురళి.

— పి. సురేష్

పెద్దనేరం. తెలియక చదువుకున్న శేఖర్ తనతో తగాదాపడ్డ వ్యక్తిమీద స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

అనుకోని ఈ పరిణామానికి ఆశ్యర్చపడ్డ ఎస్.ఐగారు స్వయంగా రాయుడుకు వార్త పంపారు.

శేఖర్ రాయుడు ముందుకు ఈడ్చుకరాబడ్డాడు. హడలిపోయిన ఆ యువకుడు భారీ మొత్తం జరిమానా చెల్లించి బ్రతుకు జీవుడా అని బయటపడ్డాడు.

ఈ తగాదాకు కారణమైన ముద్దాయి దగ్గరా ముక్కు పిండి మరీ మూల్యం వసూలు చేశారు. రెండు పద్దులూ రాయుడుగారి 'ట్రెజోరి'లోకి చేరాయి.

మా గ్రామం నుండి మళ్ళీ ఎవరైనా పోలీసు స్టేషన్ మెట్లెక్కితే ఒట్టు!

రాయుడి గారి లోగిలే మాకు పోలీస్‌స్టేషన్. విశాలమైన ఆ లోగిలిలో సింహాసనమంత పెద్ద కుర్చీ ఒక్కటే వేసి ఉండేది. నున్నటి నాపరాయి పరచిన ఆ లోగిలిలో గ్రామంలోని చిన్నా పెద్ద ఎవరైనా క్రింద కూర్చోవలసిందే.

తలలు పగలనీ, రక్తం కాలువలై ప్రవహించనీ, ఇరు పక్షాలూ రాయుడుగారి లోగిలికి రావలసిందే. వారిచ్చిన తీర్పును శిరసావహించాల్సిందే.

పట్టపగలు దొంగతనం జరగనీ, ఆ దొంగ పట్టుబడ్డా ఎస్ఐ గారికి వారిని చూసే అదృష్టం కలగదు. రాయుడుగారు శిక్ష విధించి వదిలేస్తారు.

ఓసారి ఇద్దరు బాగా ఉన్న ఆ సాములు తగాదాపడ్డారు. భారీగా డిపాజిట్టు రాయుడు గారివద్ద జమచేసి తీర్పునకు కూర్చున్నారు. రోజులు వారాలుగా నెలలుగా మారుతున్నాయి. తీర్పు వాయిదా పడుతూఉంది.

ఈలోగా ఇరువురు ఆసాముల మధ్య సఖ్యత ఏర్పడింది. చిన్న విషయానికి మూర్ఖంగా తగవు పడ్డామని ఇరువురూ అనుకున్నారు. సంతోషంగా రాయుడుగారి దగ్గరికి వచ్చారు.

'అయ్యా! మా తగాదా సామరస్యంగా పరిష్కరించుకున్నాం. మీరు దయతో మా డిపాజిట్ ఇప్పిస్తే...' అంటూ వినయంగా నమస్కరించారు.

రాయుడు చిద్విలాసంగా నవ్వి ' మీరు టైమిచ్చి మీ సమస్య పరిష్కారమయ్యేటట్లు చేసుంది నేను. అందుకు ప్రతిఫలంగా డిపాజిట్టు స్వీకరిస్తున్నాను' అన్నాడు.

ఒకసారి ఊరి గొర్రెల మందలో దొంగలు పడి ఒక మేకపోతును పట్టుకుపోయి జల్సా చేసుకున్నారు. 'గొర్రెను తిన్నవాళ్ళకు బర్రెను తిన్న దండగ భరించకతప్పలేదు.

హత్యలు జరగనీ, ఆత్మహత్యలు జరగనీ గ్రామ పొలమేరదాటలేదు వార్త. చనిపోయిన వ్యక్తిపోతోపాటు ఆ వార్త సమాధి కావాల్సిందే.

రాయుడు వేసే భారీ జరిమానాలో కొంత నష్టపోయిన వారికి, కొంత పోలీస్‌స్టేషన్‌కు ఇవ్వగా, అధిక మొత్తం రాయుడు ఖజానాకు చేరాల్సిందే.

రాయుడు తీర్పుకు దెబ్బతిన్న వ్యక్తి తప్పు చేసిన 'దాఖలా' మాత్రం మనకు కనపించదు.

నేడు క్రొత్త పార్టీ అధికారంలోకి వచ్చినా రాయుడు గ్రామ రాజ్యాన్ని పాలించడంలో ఎటువంటి చిక్కులు ఏర్పడలేదు.

మా ప్రాంతంలోని అధికారపార్టీ నాయకులు వృత్తిపరమైన లావాదేవీలు రాయుడుతో సామరస్యంగానే జరుపుకుంటున్నారు.

పార్టీ అధి నాయకుడు పేద ప్రజలకోసం పడే ఆవేదన క్రింది స్థాయి నాయకులలో లోపించి, ఆశయం ఆచరణల మధ్య స్పష్టమైన వ్యత్యాసం కొట్టొచ్చినట్టుగా గోచరించటం మొదలయ్యింది.

అధికారంలోకి వచ్చిన కొత్త పార్టీ మేనిఫెస్టోలో ముఖ్యమైన అంశం పేద ప్రజలకు పక్కా గృహ నిర్మాణం.

ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పూరి పాకలో గడిపే పేద బ్రతుకులకు కాస్తంత భద్రత కలిగిస్తూ సుఖంగా సేదతీరగల నిలువనీడనిచ్చే పక్కా గృహాల నిర్మాణం పెద్దఎత్తున చేపట్టడం జరిగింది.

మొదట ఖాళీ స్థలం పట్టాగా పేదవారికి సర్టిఫికెట్లు ఇవ్వడం, తదుపరి ఆ స్థలంలో ఇల్లు కట్టించడం కార్యక్రమంగా ప్రభుత్వం చేపట్టింది.

అయినా సామేలు రాయుడు తో ఏం అనలేకపోయాడు.

బ్రహ్మయ్య రెండు బోలోట్లు బిగించి తాత్కాలికంగా నిలబెట్టి తన పని ముగించాడు.

ఎన్నో అనుమానాలు అసంతృప్తిచోటు చేసుకున్నా చివరకు ఎలాగైతేనేమి పక్కా గృహాల నిర్మాణం పూర్తి అయింది.

చిన్నలోటు రాయుడు మదిలో మెదిలింది వెంటనే ఓ మంచిరోజు ముహూర్తంగా కాలనీ ప్రారంభోత్సవం ప్రముఖ మంత్రిగారి చేతిమీదుగా పూర్తి చేయించాడు.

ఎంతో ఆర్భాటంగా ప్రారంభించబడిన ఆ సమావేశంలో వక్తలంతా రాయుడు చలవవల్లనే కాలనీ ఇంతత్వరలో పూర్తి కాబడింది అని వర్షాలు అందుకోకముందే కాలనీ పూర్తి చేశారని ప్రశంసించారు.

సామేలుకు ఇల్లు కట్టుకున్న తృప్తిలేదు. ఇంట్లో పడుకోవాలంటే భయంగా ఉంది.

తొమ్మిది పచ్చి ఇటుక గోడ సిమెంటు తో కట్టినా గట్టిగా ఉంటుందన్న నమ్మకం లేదు.

పై కప్పు తన మీదకూలినట్లు గా కలవచ్చి ఓ రాత్రి దిగ్గున లేచికూర్చున్నాడు సామేలు.

దాహమై అర్ధరాత్రి లేచిన మరియమ్మ భర్తను గమనించింది.

"ఏంటయ్యా! ఇప్పుడు లేచి కూర్చున్నావు?" అందిజాలిగా మరియమ్మ.

"ఏం లేదే! దాహంగా ఉంది నీళ్ళివ్వు" అన్నాడు సామేలు.

మరియమ్మ చేతి నుండి నీళ్ళ చెంబు అందుకొని గటగటా తాగిన సామేలు మరియా! అంటూ భార్యను పిలిచాడు.

మళ్ళీ ఆమె సమాధానం కోసం చూడకుండా ఈ ఇల్లు కూలకుండా ఉంటుందంటావా?" అన్నాడు తానె.

"అదేంటయ్యా! ఎందుకు కూల్తుంది?" అంది మరియమ్మ కాస్తంత ఆశ్చర్యంగా.

భార్య అనుమానం విడమరచి చెప్పకుండా కూర్చున్న వాడు నడుంవాల్చి కళ్ళు మూసుకున్నాడు.

భర్త వైపు ఓ నిమిషం ఆలోచిస్తూ చూసిన మరియమ్మ తానూ నడుం వాల్చింది.

సామేలు దురదృష్టానికి ఆరోజే ముహూర్తంఅన్నట్లుగా ఆ రోజు రాత్రి ఎడతెరిపి లేకుండాకుంభవృష్టికురిసింది.

సామేలుకు నిద్రలేదు. అర్ధరాత్రి ఇంటి వాసాలు విరుగుతున్న చప్పుడు గ్రహించాడు. భార్యను పిల్లలను వెంటనే లేపి తలుపులు తీసుకుని బయటపడ్డాడు.

చిన్నకొడుకు ఆ తొందరలో వర్షపు బురదలో కాలుజారిపడ్డాడు. కుడిభుజానికి బలంగా దెబ్బ తగిలింది.

ఏడ్చే కొడుకును భుజాన వేసుకుని పాతగుడిసె దిశగా వర్షంలో ముందు కదుగు వేశాడు సామేలు.

ఫెళఫెళ మంటూ పేకమేడలా తన ఇల్లు కూలిపోతున్న శబ్దం వినిపించినా విరక్తిగా నవ్వుకున్నాడు వెనుతిరిగి చూడలేదు.

200 పేద గుడిసెల బ్రతుకులలో తీరని అడియాశల పక్కాగృహాల స్వప్నమే రాయుడు ఇంద్రభవనం పునాదులని ఎందరికి తెలుసు?

ఆ పేద ప్రజలు అప్పుల్లో మునిగిపోయి ఓ చిన్న సొంతఇంటి ఆశతో చినరాయుడు చేతుల్లో పోసిన వేలాది రూపాయలు లక్షలాదిరూపాయలుగా మారి ఓ అపురూపమైన భవనంగా రూపుదిద్దుకుందని ఆఅమాయకులు ఊహించగలరా?

ఆకాలనీలోని అందరి పరిస్థితి ఇంచుమించు

సామేలును పోలి ఉంది. చేతనైనవారు క్రమక్రమంగా కూలిన కప్పులను గోడలను బాగుచేసుకున్నారు.

శక్తిలేనివారు సామేలులా గుడిసెలకే పరిమితం అయిపోయారు.

ఆరాత్రి ప్రకాశం "అమ్మా" అంటూ కుడి చేయి బాధగా పైకి లేపాడు.

విరాగిలా చూస్తున్న సామేలు కొడుకు బాధను గమనించీ మౌనంగానే ఉండిపోయాడు.

మరియమ్మ ఇదేంటయ్యా మళ్ళీ మన గుడిసె మనకు దిక్కయ్యింది. ఇద్దరు కొడుకుల కుదువపెడితే ఒరిగిందేమిటి? కూలిపోయిన గోడలు అంది విరక్తిగా.

సామేలుకు మౌనమే శరణ్యమైంది.

ఇక్కడ పక్కాగృహాల ప్రారంభం ఉదయం జరిపించిన రాయుడు హైదరాబాద్‌లో సాయంకాలం తనభవనంలో లాంఛనంగా గృహప్రవేశం చేశాడు ఆరాత్రి స్నేహితులకు, బంధువులకు, నాయకులకు నూతన గృహప్రవేశ సందర్భంగా పెద్ద విందు ఇంట్లోనే ఏర్పాటు చేశాడు.

మందుమంచినీటిలా ప్రవహిస్తుంది.

వచ్చిన వారంతా రాయుడుగారి కొత్త ఇంటిని తెగమెచ్చుకుంటున్నారు.

పాలరాతి ఫ్లోరింగుతో గోడలకు ఎలివేషన్ స్టోన్ ఫిట్టింగులతో 'పోర్టికో' లోని పిల్లర్లకు గ్రనేటు రాయి మెరుపులతో,రంగురంగుల పూలకుండీల తళుకులతో తలుపులకు చేసిన చేమ్కి చెణుకులకో కరెంటు బల్బులకు సన్‌షేడ్ లైటింగులతో ఇంటి నిండాఖరీదైన ఫర్నీచర్ సిటింగులతో చూసేవారి కళ్ళు చెదిరి పోతున్నాయి.

మందు ప్రభావం అందరినీ ఆవహించింది. కేరింతలతో హాలు ప్రతిధ్వనిస్తూ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది.

రాయుడుకు ప్రత్యర్థి కాకపోయినా రంగారావు స్వతహాగా కాస్త అసూయపరుడు.

అందరూ ఇంద్రభవనం లాంటి రాయుడు గారి ఇంటిని రాయుడుగారి టేస్టును మెచ్చుకుంటుంటే రంగారావు రాయుడుగారి పక్కాగృహనిర్మాణం అంటే ఏమనుకున్నారు అన్నారు నవ్వుతూ.

అందులోని శ్లేషను గ్రహించిన చినరాయుడు గుర్రుగా ఆయన వైపు చూశాడు. రంగారావుకు కాలనీ విషయమంతా తెలుసు. ఆయనది పక్క గ్రామమే. కినుక వహించిన రాయుడును ప్రసన్నం చేసుకోవటానికి రాయుడుగారి ఆరోగ్యం కోసం అంటూ యాభయ్యవసారి మందుగ్లాసును కుడిచేతితో పైకి లేపాడు రంగారావు.

అదే సమయంలో పాత గుడిసెలోనిద్రపట్టని సామేలు చిన్న కోడుకుప్రకాశం "అమ్మా" అంటూ తన కుడిచేతిని యాభయ్యవసారి బాధగా పైకి లేపాడు. గుడిసె మట్టిగోడకు వేలాడుతున్న భరతమాత కాలెండరు గాలికి ఊడిపడింది.

మా గ్రామానికి పేదల అవసరానికి స్థలం కొని ఇల్లు కట్టించాలని స్థానిక నాయకులు నిర్ణయించారు.

స్థలం ఖరీదుకైన ఇవ్వగలిగిన వ్యక్తి రాయుడు గారే.

గ్రామానికి సమీపంలో తొండలు గ్రుడ్లుపెట్టని బీడు 20 ఎకరాలపైగా రాయుడు పట్టాఉంది.

రాయుడుతో ఆర్థిక పరమైన ఎన్నో లావాదేవీలు నిర్వహించే ఆ నాయకులు రాయుడుకు ఓ సలహా ఇచ్చారు.

"200, 300 గజాల చిన్నప్లాట్లు కొన్ని రిజిస్టరు చేయించు. వీలున్నంత ఎక్కువ ధర చూపు. ధర గవర్నమెంటునుంచి వీలున్నంత ఎక్కువ ఇప్పిస్తాము. అదనంగా కోర్టునుంచి లక్షలు గుంజవచ్చు."

రాయుడు మెయిన్ రోడ్డువచ్చే స్థలంలో ఇరుపక్కల ప్లాట్లు తన వాళ్లపేర రిజిస్టర్ చేయించాడు.

ప్రభుత్వం ద్వారా, కోర్టుద్వారా లక్షలు రాయుడుకు ముట్టాయి. రిజిస్టర్ చేసిన ప్లాట్లు రాయుడు అధీనంలో ఉండడంతో దుకాణాల కోసం అధిక ధరకు వాటినీ అమ్మాడు రాయుడు.

భూమిపైవచ్చిన డబ్బుతో వెంటనే దూరదృష్టితో హైదరాబాద్ నడిబొడ్డున వేయిగజాల స్థలం ఖరీదు చేశాడు రాయుడు.

గ్రామంలో కావాలన్న ప్రతిఒక్కరికి ఓ ప్లాటు ఓ మంత్రి చేతిమీదుగా రాయుడు ఇప్పించాడు.

200 ఇళ్లు మంజూరు చేసినట్లు ఆ మంత్రితోనే ప్రకటన చేయించాడు రాయుడు.

ఎవరి ఇంటిని వారే కట్టుకోవాలని, ఇంటికి కావలసిన కట్టె, పెంకులు, రాయి ఇటుక అన్ని తానే ఇప్పిస్తానని రాయుడు చెప్పాడు.

నిర్మాణం మొదలయింది.

కొంతపని కాగానే జనాన్ని సమీకరించి వారికి నెమ్మదిగా తెలియజేశాడు.

"గవర్నమెంటు ఇచ్చే డబ్బు సరిపోదు. మీరు ఇంటికి నాలుగువేలు నాకు అదనంగా ఇవ్వాలి. అప్పుడే మీ ఇంటికి కావలసిన అన్ని వస్తువులు తెప్పించగలుగుతాను. లేదా మీ ఇళ్ళు సగంలోనే ఆగిపోతాయి. ఆ పైన మీ ఇష్టం." అంటూ ముగించాడు రాయుడు.

రాయుడుకు తెలుసు అమాయకులు తల తాకట్టుపెట్టి అయినా సరే తాను అడిగిన డబ్బు తెస్తారని.

రాయుడు నేర్చిన రీతిలో తరతమ భేదాలు లేవు. ఇల్లుకట్టుకునే వారి మీద వేసినటువంటి భారమే సర్కారుమీదా వేశాడు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ ద్వారా అడ్వాన్సుగా పెద్దమొత్తం ఎత్తాడు. సగం డబ్బుకు సరిపోయే మెటీరియల్ మాత్రం చూయించాడు.

రాయుడు ఇచ్చిన లంచం అయితేనేమి, ఉద్యోగం పోతుందనే భయం అయితేనేమీ బి.డి.వో. అదనంగా 50 ఇళ్లు మంజూరి చేయించి అవి కడుతున్నట్లుగా రికార్డుల్లో చూయించి ఆ డబ్బు ఎత్తి రాయుడుకిచ్చాడు.

తవ్వని బావుల్ని పేపరుమీద చూపించి బిల్లు క్యాష్ చేసుకున్న అనుభవం గల బి.డి.వో. కు ఇది కొత్త విషయమేమీకాదు. అందుకే రాయుడుతో చేయికలిపి ధైర్యంగా ఆపని చేయగలిగాడు.

గ్రామంలో పక్కాగృహాల నిర్మాణం ప్రారంభించిన నాడే హైదరాబాద్‌లోని తానుకొన్న ఖాళీస్థలంలో హస్తవాసి మంచిదని తనకుమార్తె భాగ్యలక్ష్మి చేతిమీదుగా కొబ్బరి కాయకొట్టించి బంగ్లాపని ప్రారంభించాడు.

వాస్తు నిపుణులు వాస్తు క్షుణ్ణంగా చూపించాడు.

సరికొత్త ఆర్కిటెక్చరుతో అధునాతన డిజైన్‌తో అన్ని వసతులు కల ఓ అపురూపమైన భవనం చూడముచ్చటగా ముస్తాబుకాసాగింది.

'ఇంటింటికి మంటిపొయ్యి' అన్న సామెతలా పేద ప్రజలకొడిగట్టిన జీవితాల్లో ఓ చిరుదివ్వె ఈ పక్కా గృహ నిర్మాణం.


వందలాది పేదలలో ఒకడు సామేలు. సామేలు తన కొడుకు లిద్దరిని జీతాలుంచి అప్పుగా నాలుగువేలు పట్టుకొచ్చాడు.

పదకొండు సంవత్సరాల పెద్దకొడుకు రత్నం 2500 రూపాయలకు. తొమ్మిది సంవత్సరాల చిన్నకొడుకు ప్రకాశం 1500రూపాయలకు కుదువపెట్టబడ్డారు. భక్తితో రాయుడుగారి చేతిలో పెట్టాడా డబ్బు.

రాయుడు ఇప్పించిన ఇటుక సరిగ్గా కాలలేదు. పచ్చిగా ఉంది. అందుకు తోడు గోడమందం తొమ్మిది ఇంచులే.

సామేలుకు రాయుడు గారి నడిగే ధైర్యం లేదు. ఇల్లు గట్టిగా ఉంటుందన్న నమ్మకం లేదు.

రాయుడిప్పించిన వాసకట్టె నాసిరకంది. వాసపుచ్చి పెంకుపరచటానికి ఇంటికప్పుపైకి చేరిన వడ్ల బ్రహ్మయ్య కాలిక్రింద ఒకటిరెండు వాసాలు మధ్యకు విరిగాయి. ●



కమల పిసినారి అని ఎలా చెప్పగలవు అని అడిగాడు చందు.

ఆవిడ ఇంటి ముందు ఎవరైనా వెళ్లి మంచినీళ్లు అడిగితే బావి చూపించి నీళ్లు తాగమంటుందని వంశీ చెప్పాడు.

—పి. సురేష్‌కుమార్